# పత్రికా ప్రకటన

తేది: 25.11.2021

ద్రావిడ విశ్వవిద్యాలయంలో "పునీత్ సాగర్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా వర్శిటీ ఎన్‌సీసీ క్యాడెట్ల ఆధ్వర్యంలో క్యాంపస్ పరిసరాలు, లోటస్ పాండ్ పరిసరాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారాలను శుభ్రం చేశారు. శుక్రవారం వర్శిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ, రెక్టార్ ఆచార్య టి.అనురాధ, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఎన్.మాధవనాయుడులు ఎన్‌సీసీ విద్యార్థులతో కలిసి పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వైస్-ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ గారు మాట్లాడుతూ... పునీత్ సాగర్ అభియాశ్రీన్‌పై అవగాహన పరచాల్సిన బాధ్యత ఎన్‌సీసీ క్యాడెట్‌లపై ఉందన్నారు. ఎన్‌సీసీ క్యాడెట్లు ప్లాస్టిక్ వ్యర్తాలు, ఇతర వ్యర్థాల నుండి విముక్తి కల్పించేందుకు అవగాహన పెంచేందుకు దేశవ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తోందన్నారు. అదేవిధంగా విద్యార్థులకు పర్యావరణం వాటి ప్రయోజనాల గురించి వివరించారు.

రెక్టార్ ఆచార్య టి.అనురాధ గారు మాట్లాడుతూ... పునీత్ సాగర్ అభియాన్ ముఖ్య ఉద్దేశం సముద్ర తీరాలు / బీచ్‌లను ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను శుభ్రం చేయడానికి మరియు సముద్ర తీరాలను ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా ఉంచడం గురించి అవగాహన పెంచడానికి ప్రారంభించడం జరిగిందన్నారు. అయితే ఎన్‌సీసీ క్యాడెట్ల ద్వారా వారివారి గ్రామాల్లో వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. తద్వారానే దేశం మొత్తం పరిశుభ్రంగా ఉండేందుకు వీలవుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ సీటీవో డా.ఎమ్.ప్రసాద్‌నాయక్, మణివేల్‌తో పాటు వర్శిటీ ఎన్‌సీసీ క్యాడెట్లు బోధనా బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

**- డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, పిఆర్‌ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**


Puneet Sagar Abhiyan
ANDHRA BATTALION NCC
DRAVIDIAN UNIVERSITY - KUPPAM
25th Nov









